



19వ వసంతంలోకి ...

సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్

శుక్రవారం 2 జనవరి 2026 పేజీలు 9


# జిల్లా కలెక్టర్లకు శుభాకాంక్షల వెల్లువ..



నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 01):** వికారాబాద్ జిల్లా కల్లెక్ట్రేట్ కార్యాలయములో పని చేస్తున్న వివిధ శాఖల జిల్లా అధికారులు మరియు సుపరింటేన్డేంట్లు, తహసిల్దార్లు అందరు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ను కలిసి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా ట్రేసా తెలంగాణా రెవెన్యూ ఉద్యోగుల సంఘం తరపున కలెక్టర్ గారికి శుభాకాంక్షలు తెలియజేసి 2026 సంవత్సరానికి సంబంధించిన ట్రెసా డైరీ మరియు క్యాలెండర్ నుఆవిష్కరించారు. గురువారం కలెక్టర్ చాంబర్ నందు ఆంగ్ల నూతన సంవత్సరం ప్రారంభం అయిన సందర్బంగా వివిధ శాఖలకు చెందిన అధికారులు, వారి సిబ్బంది కలెక్టర్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధికారులకు , ప్రజా ప్రతినిదులకు ,జిల్లా ప్రజలకు నూతన ఆంగ్ల సంవత్సరాది శుభాకాంక్షలు కలెక్టర్ తెలియజేశారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాను అభివృద్ధి పథంలో నిలిపేందుకు, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తోడ్పాటు అందిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతినిధులకు,ప్రజల కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్, డి ఆర్ ఓ మాంగీ లాల్ , ఆర్డి ఓ వాసుచంద్ర, వివిధ శాఖ ల జిల్లా అధికారులు ,తదితరులు ఉన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగ సిబ్బంది



జిల్లా కలెక్టర్‌కు విషెస్ తెలుపుతున్న డీఎం అండ్ హెచ్‌వో లలితాదేవి, సిబ్బంది



జిల్లా కలెక్టర్‌కు విషెస్ తెలుపుతున్న జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్



జిల్లా కలెక్టర్‌కు విషెస్ తెలుపుతున్న జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి

**రంగారెడ్డి, మేజర్ న్యూస్ (జనవరి1) :** జిల్లా వ్యాప్తంగా న్యూ ఇయర్ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించుకున్నారు. న్యూ ఇయర్ వేడుకల్లో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డిని కలిసి విషెస్ తెలిపేందు కు జిల్లా అధికారులు పోటీ పడ్డారు. అన్ని శాఖల అధికారులతో పాటు కలెక్టరేట్ ఉద్యోగ సిబ్బంది కలెక్టర్‌కున్యూ ఇయర్ శుభాకాంక్షలు చెప్పారు. కలెక్టర్ చాంబర్

మిగతా 2లో



జిల్లా కలెక్టర్‌కు విషెస్ తెలుపుతున్న డీఆర్వో సంగీత

## రోడ్డు భద్రత మాసోత్సవాలు ప్రారంభం

★ ప్రచార రథాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 01):** వికారాబాద్ జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాసోత్సవాలను జనవరి 1 నుండి 31 వరకు జరుపుకుంటారు. ఈ కార్యక్రమానికి సంబంధించి రోడ్డు భద్రత మహోత్సవాలను కలెక్టర్ వారి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ చేతుల మీదుగా జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో కలిసి రవాణా శాఖ ప్రచార రథాన్ని, భద్రతకు సంబంధించిన కరపత్రాలను, గోడపత్రికను ఆవిష్కరించారు. మరియు జెండా ఊపి ప్రచార రథాన్ని ప్రారంభించారు .ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ జిల్లా లోని వివిధ శాఖల అధికారులు, ఆర్టిఏ మెంబర్ ఎర్రవల్లి జాఫర్ జిల్లా రవాణాశాఖ అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 31 వరకు రోడ్డు భద్రత మాసోత్సవాలు




**రంగారెడ్డి, మేజర్ న్యూస్ (జనవరి1) :** ఈనెల 31 వరకు రోడ్డు భద్రత మాస వేడుకలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రోడ్డు భద్రత మాస వేడుకలకు సంబంధించి కరపత్రాలు, బ్రోచర్లను విడుదల చేశారు. జనవరి నెల మొత్తం జిల్లాలో రోడ్డు భద్రత కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో రవాణశాఖ ఆర్టీఏ డీటీసీ, ఎంవీఐలు, ఏఎంవీఐలు, ఆర్‌అండ్‌బి ఈఈ, పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

**తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ**

తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం నూతన క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కె. రామారావు, కార్యదర్శి శ్రీనేష్‌కుమార్ నోరి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీవో నాయకులు నూతకంటి వెంకట్, శాంతిశ్రీ, అలివేలు, అనిత, నాగేశ్వరరావు, రాకేష్, బాలేశ్వరి, జోత్స్న, మసూద్ అలీ, శాంతిరేఖ, మధుశ్రీ, కవిత, నాగు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి నిరంతరం అండగా ఉంటుంది

★ రైతులకు మేలు చేసేందుకే కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

★ తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి

**తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 01):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నిరంతరం అన్ని రకాలుగా అండగా ఉంటుందని, వారి సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టి అమలు జరుపుతుందని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. రైతులు పండించిన వివిధ రకాల ధాన్యం కు మద్దతు

మిగతా 2లో



కందులను తూకం చేయిస్తున్న ఎమ్మెల్యే బుయ్యని

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి నిరంతరం అండగా ఉంటుంది



మొదటిపేజీ తరువాయి...

ధరలు ఇస్తుందని ఆయన పేర్కొన్నారు.తాండూరు పట్టణంలోని మార్కెట్ యార్డులో గురువారం నాడు తాండూరు మార్కెట్ కమిటీ వారి సహకారం తో నాఫెడ్ మరియు సెర్ప్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు బాసటగా నిలిచేందుకు ప్రభుత్వం కందుల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసిందని ఆయన తెలిపారు.తాండూరు నియోజకవర్గంలో వేలాది హెక్టార్లలో కంది పంటను రైతులు సాగు చేస్తుంటారని ఆయన చెప్పారు,ఇక్కడ పండిన కందిపప్పుకు దేశంలో మంచి గుర్తింపు ఉందని ఆయన పేర్కొన్నారు. రైతులకు మద్దతు ధర కల్పించేందుకే ఇక్కడ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.దళారులను నమ్మకుండా రైతులు నేరుగా ఈ కేంద్రంలోనే తమ ధాన్యాన్ని అమ్ముకోవాలని కోరారు.అధికారులు కూడా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. రైతుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే తగిన చర్యలు ఉంటాయని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు ధారాసింగ్,మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు: రవిగౌడ్,సురేందర్ రెడ్డి,నర్సిరెడ్డి,ప్రభాకర్ గౌడ్,అబిబ్ లాలా,బద్రేశ్వర ఆలయం చైర్మెన్ పటేల్ కిరణ్ తోపాటు పలువురు నేతలు,మార్కెట్ కమిటీ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్లకు శుభాకాంక్షల వెల్లువ..



ఏవో సునీల్



డీపీవో సురేష్ మోహన్, సిబ్బంది



డీఆర్‌డీఏ పీడీ శ్రీలత



సీపీవో సౌమ్య



ఇంచార్జి డీపీఆర్వో బాలేశ్వరి

మొదటిపేజీ తరువాయి...

వద్ద అధికారుల సందడి నెలకొంది. బొకేలు, మొక్కలు చేతపట్టుకుని కలెక్టర్ కలిసేందుకు నిరీక్షించారు. ఇటు అధికారులతో పాటు వివిధ సంఘాల నేతలు కలెక్టర్‌ను కలిసి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. విషెస్ తెలిపిన వారిలో జిల్లా అదనపు కలెక్టర్లు శ్రీనివాస్, చంద్రారెడ్డి, డీఆర్వో సంగీత, జడ్పీ సీఈవో కృష్ణారెడ్డి, ఏఈవో సునీల్, జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడి పద్మావతి, డీఆర్‌డీఏ పీడి శ్రీల, జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్, సీపీవో సౌమ్య, ఇంచార్జి డీపీఆర్వో బాలేశ్వరి, తహసీల్దార్లు, జిల్లా అధికారులు ఉన్నారు.

# ఏసీపీ కార్యాలయం మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు



**ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 01)** శాంతి భద్రతల పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ ఏర్పాటు చేసి ఆమనగల్లు లో ఏసీపి కార్యాలయం ఏర్పాటు చేయడం పట్ల గురువారం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు వసుపుల జంగయ్య హర్షం వ్యక్తం చేశారు. ఆమనగల్లులో ఏసీపీ కార్యాలయం ఏర్పాటు చేస్తామని ఎన్నికల ముందు నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఇచ్చిన హామీ నీ అమలు చేయడం అభినందనీయమన్నారు. నాలుగు మండలాల కూడలి అయిన ఆమనగల్లు లో ఏసీపి కార్యాలయం ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ ను రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందని పేర్కొన్నారు. గతంలో షాద్నగర్ ఏసీపీ పరిధిలో ఉన్న ఆమనగల్లు ప్రాంతాన్ని ఆమనగల్లు, తలకొండపల్లి, మాడుగుల, కేశంపేట మండలాలను కలుపుతూ ఆమనగల్లులో నూతనంగా కార్యాలయం ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం గజిట్ నోట్ విడుదల చేసిందని ఆయన చెప్పారు. కార్యాలయం ఏర్పాటుతో ఈ ప్రాంతంలో నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ఆమనగల్లు లో అన్ని డివిజన్ కార్యాలయాలతో పాటు సబ్ రిజిస్టార్, సబ్ ట్రెజరీ కార్యాలయాలు ఏర్పాటు కానున్నట్లు ఆయన వివరించారు. ఏసీపీ కార్యాలయం ఏర్పాటుకు కృషిచేసిన ఎంపీ, ఎమ్మెల్యేలకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.



**జల్‌పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 01),**రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కంటెస్టెడ్ ఎమ్మెల్యే, పిసిసి కార్యదర్శి యేలిమేటి అమరేందర్ రెడ్డి. ఈ సందర్భంగా పది సంవత్సరాలపాటు రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కొనసాగి, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.

## ఆమనగల్లు మున్సిపాలిటీ డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా విడుదల



డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ విడుదల చేస్తున్న కమిషనర్, సిబ్బంది

**ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 01)** రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఆమనగల్లు మున్సిపాలిటీ డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను విడుదల చేసినట్లు కమిషనర్ శంకర్ తెలిపారు. గురువారం మున్సిపాలిటీ కార్యాలయంలో ఆయన సిబ్బందితో కలిసి జాబితాను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విడుదల చేసిన ఓటర్ల జాబితాను మున్సిపల్ కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయం, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అందుబాటులో ఉంటాయని వివరించారు. జాబితాలో అభ్యంతరాలు ఉంటే ఈరోజు నుండి స్వీకరించనున్నట్లు చెప్పారు. జనవరి 5 వ తేదీ ఉదయం 11 గంటలకు రాజకీయ పార్టీల ప్రతినిధులతో మున్సిపాలిటీ స్థాయిలో సమావేశం, 6 వ తేదీన జిల్లా స్థాయి సమావేశం నిర్వహించి జనవరి 10 న ఫైనల్ ఓటర్ లిస్ట్ పబ్లిష్ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రీ ప్రైమరీ స్కూల్‌ని వెంటనే రద్దు చేయాలి

★ ప్రీ ప్రైమరీ విద్య బోధన అంగన్వాడీ టీచర్,హెల్పర్ కు అప్పజెప్పాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె శ్రీనివాస్ డిమాండ్





తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జనవరి 01)ః ప్రీ ప్రైమరీ స్కూళ్లను వెంటనే రద్దు చేసి అంగన్వాడీ టీచర్లకు ఆయనకు అప్పజెప్పాలని డిమాండ్ చేసిన సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గురువారం మండల పరిధిలోని చెన్ గేపూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులకు, గ్రామ సర్పంచ్ ప్రవీణ్ గౌడ్ కు వినతి పత్రం అందించిన సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూతాండూర్ మండలం సిఐటియు తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రీ ప్రైమరీ సెంటర్ లను చెన్గేష్ పూర్ ఓగిపూర్ గ్రామాలలో వెంటనే రద్దు చేయాలని లేకుంటే విద్య బోధన అంగన్వాడీ టీచర్స్ కు, హెల్పర్స్ కు అప్పజెప్పాలని డిమాండ్ చేశారు కేంద్ర బిజెపి ప్రభుత్వం నూతన జాతీయ విద్య విధానంలో భాగంగా ప్రీ ప్రైమరీ పీఎం శ్రీవిద్య అంగన్వాడి సెంటర్లకు నిర్వీర్యం చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రలు చేస్తుందని అన్నారు అంగన్వాడీ టీచర్ హెల్పర్స్ కు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇయ్యాలని ఉద్యోగ భద్రత కల్పించాలి రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి డిమాండ్ చేశారు అంగన్వాడి సెంటర్లకు సొంత భవనాలు నిర్మించి ఇవ్వాలని మినీ అంగన్వాడి టీచర్స్ పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి టీచర్స్ కు హెల్పర్స్ కి ఎన్నికలు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు గ్రామాలలో నిరుపేదలైనటువంటి గర్భిని బాలింతలకు చిన్న పిల్లలకు అందుతున్న సేవలను కేంద్ర బిజెపి ప్రభుత్వం నూతన విద్య విధానం పేరుతో ప్రీ ప్రైమరీ అంగన్వాడి సెంటర్లను నిర్వీర్యం చేయడానికి పేద ప్రజలకు పౌష్టికాహారం అందకుండా చేయడానికి కుట్రలు చేస్తుందని మండిపడ్డారు గ్రామాలలో అంగన్వాడి కేంద్రాలను కాపాడుకోవాలని సిఐటియు అంగన్ వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని అన్నారు కలెక్టర్ ఆఫీస్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ తాండూర్ మండలము టీచర్స్ మనందమ్మ చంద్రకళ సావిత్రిమ్మ పద్మ నరేంద్రమ్మ ఇందిరా సుజాత లక్ష్మి పద్మ సునీత పార్వతమ్మ పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలి



కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 1): విద్యార్థులు శ్రద్ధగా చదువుతూ ఉన్నత స్థానాలకు ఎదగాలని కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, వార్డు సభ్యుడు ఆర్.నాగప్ప అన్నారు. గురువారం కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని దౌల్తాబాద్ మండలం నర్సాపూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పెన్నులు పంపిణీ చేశారు. విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రధాన సలహాదారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

★ వేం నరేందర్ రెడ్డిని కలిసిన గడ్డం రమేష్



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి, 01)ః నూతన సంవత్సరం సందర్భంగా గురువారం మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ నియోజకవర్గం ఎ- బ్లాక్ అధ్యక్షుడు జీడిపల్లి వేణుగోపాల్ రెడ్డితో కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డిను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మూడు చింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గడ్డం రమేష్ మాట్లాడుతూ... ప్రభుత్వ ప్రధాన సలహాదారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి ఆరోగ్యం, దీర్ఘాయుష్షు కలగాలని, రాష్ట్ర అభివృద్ధికి అందిస్తున్న సేవలు కొత్త ఏడాదిలో మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర సంక్షేమం కోసం తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజలకు మరింత మేలు చేకూర్చాలని తెలిపారు.

# అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు





పరిగి మేజర్ న్యూస్ (జనవరి 01)ః అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం 2026 సందర్భంగా పరిగి పట్టణంలో అంకిత స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యాలయం ముందు రంగుల ముగ్గులు వేసి నూతన సంవత్సరం 2026 కు స్వాగతం తెలిపేలా రంగుల అక్షరాలతో ముగ్గులు వేస్తూ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం టీం సభ్యులు అందరూ కలిసి లక్నాపూర్ ప్రాజెక్ట్ దగ్గర కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

# పరిగి మున్సిపల్ ఓటర్ల జాబితా డ్రాఫ్ట్ విడుదల



పరిగి. మేజర్ న్యూస్ (జనవరి 01)ః రెండవ మున్సిపల్ సాధారణ ఎన్నికలు-2026, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గురువారము పరిగి పురపాలక సంఘం పరిధిలోని 18 వార్డులకు సంబంధించిన డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను పరిగి తహశీల్దార్ కార్యాలయము పరిగి ఎంపీడీఓ కార్యాలయము పరిగి గ్రంథాలయం పరిగి మున్సిపల్ కార్యాలయాలలో ప్రచురించబడినదని పరిగి మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య తెలిపారు. ఇట్టి డ్రాఫ్ట్ జాబిత పై అభ్యంతరాలు ఉన్నచొ మున్సిపల్ కార్యాలయములో లిఖిత పూర్వకంగా సమర్పించాలని కోరారు. వచ్చిన అభ్యంతరాలును పరిశీలించి తుది జాభితాను ఈ నెల 10వ తేదీనా ప్రదర్శిస్తామని తెలిపారు. కావున పరిగి మున్సిపల్ పరిధిలోని పట్టణ ప్రజలు ఇట్టి జాభితాను పరిశీలించి, తమ పేరు వారి వారి వార్డులలో ఉన్నదో, లేదో పరిశీలించుకొని, అభ్యంతరాలను మున్సిపల్ కార్యాలయములో సమర్పించాలని కోరారు.

# ఎంపీపల్లి నూతన తాసిల్దారుగా మొహమ్మద్ గులాం ఇద్రిస్



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 01)ః మూడు చింతలపల్లి మండల నూతన తాసిల్దారుగా మొహమ్మద్ గులాం ఇద్రిస్ అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ తాసిల్దారుగా విధులు నిర్వహించిన సుచరిత బదిలీపై శామీర్‌పేటకు వెళ్లగా, కలెక్టరేట్ కార్యాలయంలో యు.ఎల్.సి తహసిల్దార్‌గా విధులు నిర్వహించిన మొహమ్మద్ గులాం ఇద్రిస్ బదిలీపై మూడు చింతలపల్లి తాసిల్దార్‌గా నియమితులయ్యారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ సునీల్, ఆర్ఐతో పాటు కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మొహమ్మద్ గులాం ఇద్రిస్ మాట్లాడుతూ,.. మండల ప్రజలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి పూర్తి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. భూ సమస్యలు, ఆదాయ శాఖకు సంబంధించిన అంశాల్లో పారదర్శకతతో పనిచేస్తూ, ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా నేరుగా తనను సంప్రదించవచ్చని స్పష్టం చేశారు.

# ఎస్పీ స్నేహ మెహ్రాకు న్యూ ఇయర్ విషెస్ తెలిపిన హైకోర్టు అడ్వకేట్ రవికుమార్



వికారాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 01)ః నూతన సంవత్సరం పురస్కరించుకొని గురువారం జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ను హై కోర్టు అడ్వకేట్ రవి కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ స్నేహ మెహ్రా కు పుష్ప గుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# పాఠశాల విద్యార్థులకు పండ్ల పంపిణీ



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 01)ః కుల్కచర్ల మండల కేంద్రంలోని అంగడి బజార్ ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు కుల్కచర్ల 11వ వార్డు మెంబర్ మోత్కూర్ వెంకటేష్ తన జన్మదినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జన్మదిన వేడుకలను పాఠశాల విద్యార్థులతో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు రమేష్, శైలజ, చైతన్య, శ్రీలత, మంగమ్మ స్కూల్ సిబ్బంది శాంత, చిన్న లక్ష్మి తదితరులు ఉన్నారు.

# తాండూరులో భక్తులతో కిట కిట లాడిన వివిధ దేవాలయాలు

★ కొత్త ఏడాది సందర్భంగా వివిధ టెంపుల్స్ కు క్యూ కట్టిన జనం

తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 01)ః తాండూరు టౌన్ తో పాటు పరిసర ప్రాంతాల్లో ని వివిధ చోట్ల ఉన్న పలు దేవాలయాలు గురువారం నాడు భక్తులతో కిట కిట లాడాయి. కొత్త ఏడాది లో మొదటి రోజు జనవరి ఒక్కటవ తేదీని పురాష్కరించుకొని పలువురు దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు పట్టణ సమీపంలో ని దస్తగిరి పేట్ లో గల శ్రీదేవి భూదేవి శ్రీ వెంకటేశ్వర స్వామి టెంపుల్, కొకట్ రోడ్ మార్గంలో , మాల్ రెడ్డి పల్లీ రోడ్ మార్గంలో గల షిరిడీ సాయిబాబా టెంపుల్స్, టౌన్ లోని భద్రప్ప గుడి, రైల్వే స్టేషన్ దగ్గర గల హనుమాన్ టెంపుల్, పాత తాండూర్ లోని వెంకటేశ్వర స్వామి టెంపుల్, వివిధ చోట్ల ఉన్న మరికొన్ని దేవాలయాల దగ్గర భక్తులు క్యూ కట్టారు అలాగే కొత్త ఏడాది సందర్భంగా ఎక్కడ చూసిన పలువురు న్యూ ఇయర్ శుభాకాంక్షలు చెప్పుకోవడం, వాట్సాప్ గ్రూప్ లల్లో విషెస్ చెప్పుకున్నారు.



## జాంఢ్ర సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి

గండిపేట్, మేజర్ న్యూస్ (జనవరి 01)

బండ్లగూడ జాగిర్ సర్కిల్ కు చెందిన జాంఢ్ర సంఘ సభ్యులు గురువారం మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా జాంఢ్ర సంఘం 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించి. అనంతరం రాజేందర్ రెడ్డి ని సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ... బండ్లగూడ జాగిర్ సర్కిల్ జాంఢ్ర సంఘం అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జాండ సంఘం అధ్యక్షులు ఆవుల రవి, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప మహాపడి పూజ ఇరుముడి పూజ





కందుకూరు, మేజర్‌న్యూస్(జనవరి 01) కందుకూరు మండలం కొత్తూర్‌లో అయ్యప్ప మహాపడి, ఇరుముడి పూజ ఘనంగా నిర్వహించారు. 41 రోజులు మండల దీక్షలు పూర్తి చేసుకుని గురువారం శివరామాంజనేయ స్వామి ప్రాంగణంలో కుమార్ గురుస్వామి ఆధ్వర్యంలో ఇరుముడి కట్టుకుని శబరిమలకు బయలుదేరి వెళ్ళారు. కార్యక్రమంలో పెంటయ్య చారీ, ప్రభాకర్ గౌడ్,చెన్నకేశ్వర్ ముదిరాజ్, జ్ఞానేశ్వర్ చారీ, సాయికిరణ్ గౌడ్, సతీష్, బాబుగౌడ్, ఏ.జంగయ్య ముదిరాజ్,ఏ.దేవేందర్ ముదిరాజ్, డి.విజయ్,ఎం.కుమార్,కె.వంశీ,కె.రాజేష్,కె. శ్రవణ్‌కుమార్‌లు స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## చేవెళ్లలో డీసీపీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలి :మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 1) ః అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రంగా ఉన్న చేవెళ్ల పట్టణంలోనే డీసీపీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని బీజేపీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. మొయినాబాద్‌లో డీసీపీ కార్యాలయం ఏర్పాటు చేయనున్నట్లు వస్తున్న ప్రతిపాదన ప్రజలకు ఇబ్బందికరంగా మారుతుందని ఆయన తెలిపారు. చేవెళ్ల డివిజన్‌కు సంబంధించిన అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఇప్పటికే చేవెళ్లలోనే కేంద్రీకృతమై ఉన్నాయని, అదే తరహాలో డీసీపీ కార్యాలయాన్ని కూడా ఇక్కడే ఏర్పాటు చేయడం సమంజసమన్నారు. చుట్టుపక్కల మండలాలకు చేవెళ్లే ప్రధాన కేంద్ర బిందువుగా ఉండటంతో పాటు రవాణా సౌకర్యాలు మెరగ్గా ఉన్నాయని, ప్రజలు న్యాయసేవలు, పోలీసు సేవలు సులభంగా పొందేందుకు ఇది అనుకూలమన్నారు. డీసీపీ కార్యాలయం చేవెళ్లలో ఏర్పాటు చేస్తే పరిపాలనా సమర్థత పెరగడమే కాకుండా ప్రజలకు సమయం, ఖర్చు కూడా ఆదా అవుతుందని స్పష్టం చేశారు. గురువారం చేవెళ్లలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... ఈ అంశంపై అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు తక్షణమే చొరవ తీసుకోవాలని కోరారు. డివిజన్‌కు సంబంధించిన అన్ని ప్రభుత్వ కార్యాలయాలను ఒకే ప్రాంతంలో ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు మరింత సౌలభ్యం కలుగుతుందని, అందువల్ల డీసీపీ కార్యాలయ ఏర్పాటు విషయంలో ప్రభుత్వం పునరాలోచన చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో కుంచం శ్రీనివాస్, కృష్ణగౌడ్, ఆశోక్, శ్రీకాంత్‌రెడ్డి, బండారి చంద్రశేఖర్‌రెడ్డి, పాగ వెంకటేశ్, గణేష్, కేశపల్లి చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## శబరిమల యాత్రకు బయలుదేరిన అయ్యప్పస్వాములు



కందుకూరు,మేజర్‌న్యూస్(జనవరి 01): కందుకూరు మండలం కొత్తూర్‌లో 41 రోజులు అయ్యప్ప మండల దీక్షపూర్తి చేసుకుని గురువారం శబరిమల యాత్రకు బయలుదేరి వెళ్ళారు. కుమార్ గురుస్వామి అయ్యప్పమాలదారులకు ఇరుముడి కట్టారు. సన్నిదానం స్వాములు ఆధ్వర్యంలో మహాపడిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో చెన్నకేశ్వర్ గురుస్వామి,సతీష్,బాబుగౌడ్, జంగయ్య, వంశీ, మణికంఠ స్వాములు ఉన్నారు.

## అయ్యప్ప స్వాములు 10 వేల రూపాయులు విరాళం



కందుకూరు, మేజర్‌న్యూస్(జనవరి 01):ఇరుముడి కట్టుకుని శబరిమల యాత్రకు బయలు దేరుతున్న అయ్యప్ప స్వాములు 10 వేల రూపాయలు విరాళంగా గ్రామ యువనాయకులు చల్లా సూర్యప్రకాష్‌రెడ్డి అందించారు. మండలంలోని జైత్వారం గ్రామానికి చెందిన అయ్యప్ప స్వాములు గట్టుపల్లి వీరాంజనేయ స్వామి సన్నిధిలో నిర్వహించిన అయ్యప్ప మహాపడి పూజ, ఇరుముడి పూజ కార్యక్రమంలో సర్పంచ్ బైరు కొండల్‌రెడ్డి, వార్డు సభ్యులు మల్లెల రేవంత్,జంగని విజయలక్ష్మీకృష్ణ, నవీన్‌కుమార్, కుమ్మరి మధుకర్, బైరు రామ్‌మోహన్‌రెడ్డి, ఒర్సు వెంకటేష్, పొట్టి రమేష్ దోమ శేఖర్, పొట్టి విక్రమ్‌లు అయ్యప్ప స్వామి ఆశీర్వాదం తీసుకున్నారు.

## కిస్మత్పూర్‌లో గంజాయి మొక్కల పెంపకం



గండిపేట్, మేజర్ న్యూస్ (జనవరి 01) బండ్లగూడ జాగిర్ సర్కిల్ పరిధిలోని కిస్మత్పూర్ ప్రాంతంలోని నిర్మానుష ప్రాంతంలో గుట్టు చప్పుడు కాకుండా గంజాయి మొక్కలను పెంచుతున్న ఉత్తర్ ప్రదేశ్ ప్రాంతానికి చెందిన రాజేందర్. గత నాలుగు ఐదు నెలల నుండి స్థానికంగా ఉండే యువకులకు గంజాయి సరఫరా చేస్తున్నారని సమాచారంతో. గురువారం రాజేంద్రనగర్ పోలీసులు దాడులు చేపట్టారు. నిర్మానుష ప్రాంతంలో నిర్మాణ పనులను కొరకు వచ్చి ఆ ప్రాంతంలో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న రాజేందర్ కుటుంబ సభ్యులు. గత కొన్ని నెలలుగా గంజాయి మొక్కలను పెంచుతున్నారని స్థానికులు వెల్లడించారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు రాజేంద్రనగర్ పోలీసులు నిందితున్ని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

# శ్రమజీవులకు ఘన సన్మానం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 01):సమాజానికి ఎంతో సేవ చేస్తున్న శ్రామికులను గుర్తించి గౌరవించాలని జిహెచ్ఎంసి జల్ పల్లి డివిజన్ నాయకులు షేర్ సింగ్ యోగి అన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని గురువారం శంషాబాద్ జిహెచ్ఎంసి సర్కిల్, జల్ పల్లి డివిజన్ కార్యాలయంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను షేర్ సింగ్ యోగి ఘనంగా సన్మానించి, వారికి బట్టలు, చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సమాజంలో పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవ వెలకట్టలేనిదని, వారు లేనిదే ప్రజారోగ్యం లేదని అన్నారు. కాలనీలు పరిశుభ్రంగా ఉంటున్నాయంటే పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవే అని తెలిపారు. స్వచ్ఛతకు మారుపేరు కార్మికులేనని, వారి సేవను ప్రతి ఒక్కరు గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి పారిశుద్ధ్య విభాగం సూపర్వైజర్ బి కుమార్, పారిశుద్ధ్య కార్మికులు, స్థానికులు దత్తు, విట్టల్, జోగేందర్ సింగ్, సునీల్ తదితరులు ఉన్నారు.

# ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 01) రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని గురువారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సీఎంకు ఆయన పూల బొకే ను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ గత సంవత్సరం ప్రజా పాలనలో తెలంగాణ అభివృద్ధి పథంలో నడిచిందని, నూతన సంవత్సరం లో తెలంగాణ ప్రజానీకానికి మరింత అభివృద్ధి సంక్షేమం అందించి దేశంలోనే అగ్రగామిగా రాష్ట్రాన్ని నిలుపడ మే తన లక్ష్యం అని చెప్పినట్లు ఎమ్మెల్యే చెప్పారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయండి...

**మంత్రి పొన్నంకి ఉద్యమకారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రాంరెడ్డి వినతి**



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ ( జనవరి 01 ) :ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారుల సంక్షేమం కోసం పాటు పడతామని పలు ఎజెండాలను రూపొందించి ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఉద్యమకారుల సంక్షేమ సంఘం జిల్లా అద్యక్షుడు పి.వెంకట్ రాంరెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్‌కి వినతిపత్రం అందజేశారు. గురువారం హైదరాబాద్‌లోని మంత్రి కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రాంరెడ్డిని ప్రత్యేకంగా కలిసి ఉద్యమ కారుల సంక్షేమం గూర్చి చర్చించారు. కాంగ్రెస్ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చి ఇచ్చిన మాట నిలుపుకోవాలని కోరారు. మంత్రి స్పందించి త్వరలోనే ఉద్యమ కారుల సంక్షేమం పై పత్ర్యేక చర్యలు చేపడతామని వివరించారని తెలిపారు.పదేండ్లలో ఉదయమకారులను గత ప్రభుత్వం పట్టించుకోలేదని, కనీసం రాష్ట్ర ఏర్పాటులో ఉద్యమకారుల పాత్రను సైతం విస్మరించిందని, జెండాలు మోసిన వారిని పక్కకు నెట్టి కనీసం జైతెలంగాణ అని కూడ అనని వారికి అందలం ఎక్కించారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం నూతన ఆంగ్ల సంవత్సరం సంధర్భంగా మంత్రి పొన్నంకి శాలువ పూలబోకేతో శుభాకాంక్షలు తె లిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యమకారుల సంక్షేమ సంఘం నాయకలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకి నూతన సంవత్సర శుభాకాంక్షలు



మణికొండ, మేజర్ న్యూస్ (జనవరి 01)ః 2026 ఆంగ్ల నూతన సంవత్సర సందర్భంగా మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జి నాయకులు పట్లోళ్ల కార్తిక్‌రెడ్డిని పలువురు నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మణికొండ మున్సిపల్ నాయకులు ఉస్సేన్ జన్మదినం సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కెక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

## సెక్రటేరియట్‌లో రేవంత్ రెడ్డిని కలిసిన వజ్రేష్ యాదవ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 01)ః నూతన సంవత్సరం సందర్భంగా మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిను తెలంగాణ సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి గురువారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వజ్రేష్ మాట్లాడుతూ,.. రాష్ట్ర ప్రజల సంక్షేమం, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు కొత్త ఏడాదిలో మరింత వేగంగా, ప్రభావవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. పేదలు, రైతులు, యువతకు ఉపయోగపడే నిర్ణయాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషికి జిల్లా కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతుగా నిలుస్తుందని తెలిపారు. ఈ భేటీలో మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి, కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, సీనియర్ నాయకులు భూపతి రెడ్డి, మాజీ జడ్పీ ఛైర్మన్ శరత్ చంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 164వ సారి రక్తదానం చేసిన తాండూరుకు చెందిన డాక్టర్ సంపత్ కుమార్

▶▶ రక్తదానం చేయడంలో ముందుంటున్న డాక్టర్ సంపత్ ▶▶ డా- సంపత్ కు ప్రశంసల వెల్లువ

తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 01)ఃవికారాబాద్ జిల్లా తాండూరు పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మరియు ప్రముఖ డాక్టర్ ఐన డాక్టర్ సంపత్ కుమార్ రక్తదానం చేయడం లో ముందు వరసలో ఉంటున్నారు. ఇప్పటి వరకు డా- సంపత్ 164వ సారి రక్తదానం చేశారు. రక్తదానం చేయడం లో డా -సంపత్ భారతదేశంలోనే మొదటి స్థానం లో నిలిచారు. తాజాగ రెండు రోజుల క్రితం బుధవారం రాత్రి 11:00 కు తెలంగాణ రాష్ట్ర రాజధాని ఐన హైదరాబాద్ లోని బంజారా హిల్స్ రోడ్ నెంబర్ 10 లో గల స్టార్ హాస్పిటల్ లో ఖమ్మం జిల్లాకు చెందిన వెంకటేశ్వర రావు అనే వ్యక్తి కి రక్తదానం చేశారు. ఆయనకు ఓపెన్ హార్ట్ సర్జరీ కి క్రిటికల్ పొజిషన్ ఉండడం తో అత్యవసరంగా రక్తం అవసరం అని వెంకటేశ్వరరావు సోదర ప్రవళిక సోషల్ మాధ్యమాల ద్వారా తెలుపడం తో డాక్టర్ సంపత్ కుమార్ స్పందించారు. ఈ విషయన్ని హైదరాబాద్ కు చెందిన భరత్ రెడ్డి ద్వారా తెలుసుకోవడం తో వెనువెంటనే స్పందించిన డా- సంపత్ కుమార్ అర్ధరాత్రి పూట అని కూడా చూడకుండా హైదరాబాద్ వెళ్లి రక్తదానం చేశారు. రక్తదానం తోపాటు సేవ కార్యక్రమాలు చేయడంలో ఎంతో దిట్టగా ఉంటున్న డాక్టర్ సంపత్ కుమార్ ను పలువురు ప్రశంసిస్తున్నారు. తాండూరు ప్రాంతంలో ఎవరు మృతి చెందినా వారివారి కుటుంబ సభ్యులు తెలిపిన వెంటనే



బీవీజీ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం కూడా అందిస్తున్నారు. ఈ సందర్భంగా రక్తదానం పొందిన వెంకటేశ్వర రావు కుటుంబ సభ్యులు డా సంపత్ కుమార్ కు ధన్యవాదాలు తెలిపారు. వెంకటేశ్వరరావు కుమారుడైన సాయి అమెరికా లో ఉండడం తో విషయం తెలుసుకుని డా - సంపత్ కుమార్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. దేవుని రూపంలో వచ్చి తని తండ్రిని కాపాడడం గొప్ప విషయం అని ఆయన పేర్కొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

★ ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా




వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 01)ః జిల్లా పోలీస్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీస్ కుటుంబం మొత్తం ఒక కుటుంబంలా ఐక్యంగా ఉండాలని, పరస్పర సహకారం, క్రమశిక్షణతో ముందుకు సాగాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ, 2025 సంవత్సరంలో ఎన్నికల బందోబస్తు, కేసుల ఛేదన, శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా భద్రత చర్యల అమలులో జిల్లా పోలీస్ సిబ్బంది చూపిన అంకితభావం, సమర్థత అభినందనీయమని తెలిపారు. ప్రత్యేకించి క్లిష్ట పరిస్థితుల్లోనూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించిన అధికారులను, సిబ్బందిని ప్రశంసించారు. 2026 సంవత్సరంలో కూడా అదే ఉత్సాహం, నిబద్ధతతో పని చేస్తూ, కొత్త లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించేందుకు కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, డిజిటల్ టూల్స్, సైబర్ అవగాహనను మరింత విస్తృతంగా ఉపయోగించి నేరాలను నియంత్రించాలని సూచించారు. ప్రజలకు మరింత సమర్థవంతమైన, వేగవంతమైన, పారదర్శక సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని, ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ, పోలీస్ వ్యవస్థపై విశ్వాసం మరింత పెంచేలా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.రాములు నాయక్, డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, జిల్లా పోలీస్ ప్రసిడెంట్ అశోక్ ఇతరులు నూతన సంవత్సర వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.

# మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి కి బండారి శ్రీనివాస్ గౌడ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు

ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జనవరి, 01): రాష్ట్ర కార్మిక శాఖ మాజీ మంత్రి, మేడ్చల్ శాసనసభ్యుడు చామకూర మల్లారెడ్డిని గురువారం ఘట్‌కేసర్ బిఆర్ఎస్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలతో మల్లారెడ్డి ని కలిసిన ఆయన శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఎఫ్ఎసిఎస్ మాజీ డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి, ఉపాధ్యక్షుడు పడిగెం వెంకటేశ్వర రావు, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్, అన్ను, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# పాంబండ ఆలయానికి పోటెత్తిన భక్తులు



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 01)ః నూతన సంవత్సరం సందర్భంగా గురువారం మండల పరిధిలోని బండవెల్లికిచర్ల శివారులో కొలువైన పాంబండ రామలింగేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. తెల్లవారుజాము నుండే భక్తులు భారీ సంఖ్యలో క్యూలైన్లో నిలబడి స్వామివారిని దర్శనం చేసుకొని మొక్కలు చెల్లించుకున్నారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు.

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



దోమ, మేజర్ న్యూస్ (జనవరి 01)ః కొత్త సంవత్సర వేడుకలను ప్రజలంతా గురువారం వైభవంగా జరుపుకున్నారు. ఉదయాన్నే వాకిళ్లను శుభ్రం చేసుకొని కళ్లాపితో చల్లి రంగు, రంగుల ముగ్గులను వేసి ఇంట్లో పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా దేవస్థానాలను దర్శించుకునేందుకు భక్తులు పయన మయ్యారు. దోమ మండలపరిధిలోని మైలారంలోని శ్రీ వెంకటేశ్వర స్వామిని ఆయా గ్రామాల ప్రజలు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ధ్వజస్తంభం దగ్గర నాణేలు నిలబెట్టి స్వామివారి ఆశిస్సులు తీసుకున్నారు. ఈ సంవత్సరాదిలో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని ఆకాక్షించారు.

# జిల్లా కలెక్టర్‌ప్రతీక్ జైన్‌కు నూతన సంవత్సరం తెలపిన పెద్దేముల్ తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్



పెద్దేముల్,మేజర్ న్యూస్ (జనవరి 01)ః 2026 నూతన సంవత్సరంలో మీ కలలు నిజం కావాలని ... సంతోషం, శాంతి, అదృష్టం అన్ని మీకు కలసి రావాలని కోరుకుంటు ఈ సందర్భంగా గురువారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు పెద్దేముల్ తహ సీల్దార్ వెంకటేష్ ప్రసాద్ పుష్ప గుచ్చం అందచేసి నూతన సంవత్సర శుభకాంక్షలు తెలియచేశారు.

# సర్పంచ్‌కు సన్మానం



బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (జనవరి 1): బొంరాస్‌పేట్ మండలంలోని మెట్లకుంట సర్పంచ్ ఉమాదేవిని సింగిల్ విండో మాజీ డైరెక్టర్ వాల్యానాయక్, తండావాసులు సన్మానించారు. గురువారం సర్పంచ్ ఉమాదేవిని శాలువాలతో సన్మానించి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తండావాసులు పాల్గొన్నారు.

# ఆటో నడుపుతున్న వ్యక్తి అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 01):ఆటో నడుపుతున్న వ్యక్తి అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. జిహెచ్ఎంసి జల్ పల్లి డివిజన్ శ్రీరామ కాలనీకి చెందిన కుర్వ భాగ్యమ్మ భర్త కుర్వ నరసింహులు(35) వృత్తి రిత్య ఆటో డ్రైవర్. అతను ప్రతిరోజు ఆటో నడపడానికి ఉదయం 8:30 గంటలకు వెళ్లి రాత్రి 8:30 గంటలకు ఇంటికి తిరిగి వస్తాడు. ఈనెల 31న భాగ్యమ్మ భర్త నరసింహులు ఎప్పటిలాగే ఉదయం ఆటో నడపడానికి వెళ్లి ఇంటికి తిరిగి రాలేదు. అతని ఫోన్ కూడా స్విచ్ ఆఫ్ అని ఉండడంతో భాగ్యమ్మ తన భర్త గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో, బంధువుల వద్ద వెతికిన ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో భాగ్యమ్మ పహాడీ షరీఫ్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలతో ఉచిత మంచినీరు ప్రారంభించిన సర్పంచ్

**- గ్రామాన్ని అంచలంచలిగా అభివృద్ధి చేస్తా.... - గ్రామ అభివృద్ధిలో అందరూ కలిసి రావాలి... సర్పంచ్ మొండ్ర రజిత రవీందర్**




మొయినాబాద్ మేజర్ న్యూస్ జనవరి (1) రాజకీయాలు పక్కన పెట్టి ప్రతి ఒక్కరూ గ్రామ అభివృద్ధిలో కలిసి రావాలని అందరం కలిసికట్టుగా పనిచేసినప్పుడే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని నూతనంగా ఎన్నికైన తోల్కట్ట సర్పంచ్ మొండ్ర రజిత రవీందర్ అన్నారు గురువారం 2026 నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని మొయినాబాద్ మండల ప్రజలకు ముఖ్యంగా తోల్కట్ట గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ గ్రామంలో ప్రతి ఇంటికి మంచినీరు ఉపయోగపడేలా ఉచిత వాటర్ ఫిల్టర్ ను ప్రారంభించారు సర్పంచ్ రజిత రవీందర్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల క్రితం తోల్కట్ట గ్రామానికి దాతలు వాటర్ ఫిల్టర్ ను ఉచితంగా ఇచ్చారు ఉచితంగా ఇచ్చిన వాటర్ ఫిల్టర్ ను గత సర్పంచి కొన్ని రోజులు ఉపయోగించి గ్రామస్తులకు ఐదు రూపాయలకు డబ్బా మంచినీరు చొప్పున గ్రామపంచాయతీ తరపున విక్రయించారు అలా కొంత కాలం చేసి మెయింటైన్ చేయలేక వదిలేసారు అయితే ఇప్పుడు మేము నూతనంగా సర్పంచ్ గా ఎన్నికైన తర్వాత ఆ వాటర్ ఫిల్టర్ ను సొంత నిధులతో పునరుద్ధరించి గ్రామంలోని ప్రతి ఒక్కరికి ఉచిత మంచినీరు అందేలా అందుబాటులోకి తెచ్చామన్నారు నేను అధికారంలో ఉన్నంతకాలం ఈ ఉచిత మంచినీటి సౌకర్యం గ్రామంలో కల్పిస్తానని ఆమె అన్నారు గ్రామంలోని ప్రతి ఒక్కరు రాజకీయాలను పక్కనపెట్టి గ్రామ అభివృద్ధిలో కలిసి రావాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇనాయత్ వార్డు సభ్యులు నవీన్ శాంతమ్మ మంజుల సరోజ స్వర్ణలత గ్రామస్తులు ఉన్నారు.

## ఘనంగా షేక్ జహంగీర్ జన్మదిన వేడుకలు




జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 01):జిహెచ్ఎంసి జల్ పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్ జన్మదిన వేడుకలు బుధవారం రాత్రి ఘనంగా జరిగాయి. ఆయన జన్మదినం సందర్భంగా శ్రీరామ కాలనీలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం షేక్ జహంగీర్ ను జల్ పల్లి నాయకులు, శ్రీరామ కాలనీ ప్రజలు కలిసి శాలువాతో సన్మానించి, కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

**మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ**

బాలాపూర్, మేజర్ న్యూస్ ( జనవరి 01):తెలంగాణ రాష్ట్ర తొలి విద్యాశాఖ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి కి 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ ప్రచురించిన 2026 సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... ప్రజలతో నిరంతరం అనుసంధానమై సేవాభావంతో పనిచేసే నాయకులు మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరం ప్రజలందరికీ శాంతి, అభివృద్ధి, సౌభాగ్యం కలగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్,
దోమలపల్లి ధనలక్ష్మి రాజ్ కుమార్,
కర్మన్ ఘాట్ టెంపుల్ మాజీ డైరెక్టర్ మేకల యాదగిరి, కాంటెస్టెడ్ కార్పొరేటర్ దయానంద్ ముదిరాజ్,
బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దండు మహేందర్, దుంపల ప్రభాకర్,



కృష్ణ యాదవ్, చందు, శివ లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు. పార్టీ శ్రేణులు, నాయకులు ఎమ్మెల్యే కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులో నియోజకవర్గ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.

## పార్టీ పటిష్టతకు నిరంతరం పాటుపడాలి

**–సబితారెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నాయకులు**



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 1)ః నూతన సంవత్సరం సందర్భంగా గురువారం మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డిని డీసీఎంఎస్ మాజీ చైర్మెన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, కౌకుంట్ల సర్పంచ్ మల్లారెడ్డి, బీఆర్ఎస్వీ రాష్ట కార్యదర్శి చటారి దశరథ్,మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు చాకలి కృష్ణ, అబ్దుల్ గని, నాయకులు చందు, రాంప్రసాద్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ.... బీఆర్ఎస్ పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని, వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు బీఆర్ఎస్ విజయం సాధించేలా కృషి చేయాలన్నారు. పార్టీ కోసం కష్టపడ్డవారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. కాంగ్రెస్ పాలన పట్ల ప్రజల్లో వ్యతిరేకత ఉందని, ప్రజాసమస్యల పట్ల బీఆర్ఎస్ పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు తాను అండగా ఉంటానని తెలిపారు.కొత్త సంవత్సరంలో ప్రజలంతా సంతోషంగా ఉండాలన్నారు.

## స్వంత ఖర్చుతో సైన్ బోర్డులు ఏర్పాటు చేసిన భూపేష్ గౌడ్

**హుడా కాలనీలో సూచిక బోర్డుల ఏర్పాటు**




బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 01):మీర్‌పేట్ సర్కిల్లోని లేని నగర్ సమీపులో ఉన్న హుడా కాలనీలో ప్రజలకు దారి చూపే సూచిక బోర్డుల అవసరాన్ని గుర్తించిన బి ఆర్ఎస్ మీర్‌పేట్ సర్కిల్ బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్ మానవత్వంతో ముందుకు వచ్చి, తన సొంత ఖర్చుతో కాలనీ సూచిక సైన్ బోర్డులను ఏర్పాటు చేశారు.

లేని నగర్ హుడా కాలనీలో ఏర్పాటు చేసిన ఈ సైన్ బోర్డులు స్థానికులకు మాత్రమే కాకుండా, బయటి నుంచి వచ్చే ప్రజలకు కూడా దారిని సులభంగా గుర్తించేలా ఉపయోగపడుతున్నాయి. ఈ సందర్భంగా భూపేష్ గౌడ్ మాట్లాడుతూ..., ప్రజల సమస్యల పరిష్కారం కోసం తాను ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తానని, కాలనీ అభివృద్ధి కోసం తనవంతు కృషి కొనసాగిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జటావత్ రవి నాయక్, హుడా కాలనీ యువకులు, పార్టీ కార్యకర్తలు మహేష్ కుమార్, నాగరాజు, అంజనేయులు, దశరథ్, రాకేష్, ఎస్.కె. షాహిద్, రవీందర్, నవీన్ కుమార్, అభిలాష తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

స్థానికులు భూపేష్ గౌడ్ చేసిన ఈ సేవాభావాన్ని ప్రశంసిస్తూ, ఇలాంటి ప్రజాప్రయోజన కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.

## సబితా ఇంద్రారెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

**మాజీ కార్పొరేటర్ ఏనుగు రామిరెడ్డి మర్యాదపూర్వక భేటీ**



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 01):నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి మహే శ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి ని మాజీ కార్పొరేటర్ ఏనుగు రామిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లా డుతూ...,నూతన సంవత్సరం ప్రజలందరికీ శాంతి, అభివృద్ధి, సంక్షేమం తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న నాయకుల కృషి ప్రశంసనీయం అన్నారు.మాజీ కార్పొరేటర్ ఏనుగు రామిరెడ్డి మాట్లాడుతూ... మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధికి సబితా ఇంద్రారెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొంటూ, ప్రజల ఆశీర్వాదంతో ఆమె మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు, అభిమానులు"జై సబితమ్మ జై జై సబితమ్మ" అంటూ నినాదాలు చేశారు.

## మల్లన్న ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తా

**–మాజీ జడ్పీటీసీ మర్పల్లి మాలతికృష్ణారెడ్డి**



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 1) ః మల్లన్న దేవాలయం అభివృద్ధికి తోడ్పాటునందిస్తానని చేవెళ్ల మాజీ జడ్పీటీసీ మర్పల్లి మాలతీకృష్ణారెడ్డి వెల్లడించారు. గురువారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో నిర్మాణంలో ఉన్న మల్లన్న ఆలయంకు తనవంతుగా రూ.5లక్షల చెక్కును విరాళంగా ఆలయ కమిటీకి అందజేశారు. ఈసందర్భంగా మాలతికృష్ణారెడ్డి మాట్లాడుతూ.... ఆధ్యాత్మికచింతనతోనే విశ్వమానవ కళ్యాణం జరుగుతుందన్నారు. దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. సమాజంలో నైతిక విలువలు సైతం పెంపొందుతాయన్నారు. అదేవిధంగా చేవెళ్ల మున్సిపల్ పరిధిలో ఉన్న సమస్యల పరిష్కారానికి ముందుంటానని వివరించారు. అనంతరం ఆలయ కమిటీ ఆయనను ఘనంగా సన్మానించింది. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సున్నపు వసంతం, గుండాల రాములు, మాజీ సర్పంచ్ వెంకటమ్మ, విఠలయ్య, నాయకులు జూకన్నగారి లక్ష్మారెడ్డి, బేగరి వెంకటేష్, మద్దెల మల్లేష్, గజ్జల నర్సింలు, దండు సత్యం, కె.మల్‌రెడ్డి, మద్దెల జంగయ్య, పొట్ట దయాకర్ తదితరులు ఉన్నారు.

# ఈటల రాజేందర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన చంద్రా రెడ్డి

★ మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిని కూడా మర్యాదపూర్వకంగా కలిసిన నేతలు



కీసర, మేజర్ న్యూస్ (జనవరి 01)ః నూతన సంవత్సరం సందర్భంగా నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఇదే సందర్భంగా మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డిను కూడా గురువారం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ భేటీలో నాగారం మాజీ కౌన్సిలర్ బిజ్జా శ్రీనివాస్ గౌడ్,బీజేపీ నేతలు రామక్కపేట రవీందర్ రెడ్డి, నక్క కిషోర్ గౌడ్, సురభి రాజు గౌడ్, కృష్ణ చారి, ఎం.డి. జలీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపకార వేతనాల దరఖాస్తుల గడువు పెంపు

▶▶ మార్చి 31 వరకు అవకాశం ▶▶ ఎస్సీ అభివృద్ధి శాఖ జిల్లా అధికారి వినోద్ కుమార్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 01)ః మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని పలు కళాశాలల్లో చదువుతున్న షెడ్యూల్డ్ కులాల విద్యార్థులు 2025-26 విద్యా సంవత్సరానికి పోస్టు మెట్రిక్ ఉపకార వేతనాల మంజూరు కోసం దరఖాస్తు చేసుకునే గడువును మార్చి 31 వరకు పొడిగించినట్లు జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి వినోద్ కుమార్ తెలిపారు. ఈ విషయాన్ని ఇప్పటికే ఆయా కళాశాలలకు తెలియజేశామని పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులందరికీ సమాచారం చేరేలా కళాశాలల ప్రిన్సిపాళ్లు ప్రత్యేకంగా అవగాహన కల్పించాలని సూచించారు. నిర్ణీత గడువు లోపల దరఖాస్తులు పూర్తి చేయాలని, అవసరమైన పత్రాలను సక్రమంగా సమర్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దరఖాస్తుల ఆహ్వానం: శారద అంగవైకల్యం ఉన్న వ్యక్తులకు ప్రభుత్వం మరో మంచి అవకాశాన్ని కల్పిస్తోందని జిల్లా సంక్షేమ శాఖ అధికారి శారద తెలిపారు. అంగవైకల్యం ఉన్న ఇద్దరు వ్యక్తులు వివాహం చేసుకున్నా, లేదా అంగవైకల్యం లేని వ్యక్తి అంగవైకల్యం ఉన్న వ్యక్తిని వివాహం చేసుకున్నా వివాహ ప్రోత్సాహక పురస్కారం పథకం కింద ప్రభుత్వం రూ. లక్ష ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు వివరించారు. ఈ పథకం ద్వారా లబ్ధి పొందదలచిన అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వం నిర్దేశించిన అధికారిక వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. అర్హత నిబంధనలు, అవసరమైన పత్రాలపై పూర్తి అవగాహనతో దరఖాస్తు చేయాలని తెలిపారు.

# కీసర ఆర్డీఓ ఉపేందర్ రెడ్డి బదిలీ

★ రాజేష్ కుమార్‌కు కీసర ఆర్డీఓగా నియామకం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 01)ః కీసర రెవెన్యూ డివిజన్ అధికారి (ఆర్డీఓ) కె. వెంకట ఉపేందర్ రెడ్డి బదిలీ అయ్యారు. ఆయనను రవాణా, రోడ్లు భవనాల శాఖ (హౌసింగ్)కు బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇదే సమయంలో హౌసింగ్ శాఖలో డిప్యూటేషన్‌పై విధులు నిర్వహిస్తున్న రాజేష్ కుమార్‌ను కీసర ఆర్డీఓగా నియమించారు.రాజేష్ కుమార్ గతంలో కీసర ఆర్డీఓగా, కీసర మండల తహసీల్దార్‌గా బాధ్యతలు నిర్వర్తించిన అనుభవం కలిగి ఉన్నారు. ఆయన శుక్రవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించనున్నట్లు సమాచారం.

జీహెచ్ఎంసీ కీసర సర్కిల్‌కు ముగ్గురు ఏఎంసిల నియామకం:

జీహెచ్ఎంసీ కీసర సర్కిల్ డివిజన్ లకు ముగ్గురు అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్లు (ఏఎంసీలు) నియమితులయ్యారు. ఇటీవల జీహెచ్ఎంసీలో విలీనమైన మున్సిపాలిటీలలో విధులు నిర్వహించిన కె. గంగన్న (దమ్మాయిగూడ), ఎన్. వెంకటేష్ (జవహర్‌నగర్), జి. మల్లా రెడ్డి (తూంకుంట)లకు ఏఎంసిలుగా పదోన్నతులు కల్పించారు. ఈ మేరకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆర్వీ కర్ణన్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

# సచివాలయంలో వేం నరేందర్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మెట్టు గణేష్ యాదవ్



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 01)ః నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డిని పోచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మెట్టు గణేష్ యాదవ్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే పోచారం డివిజన్ పరిధిలోని పలు ప్రజా సమస్యలను గణేష్ యాదవ్ ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు ఆయన తెలిపారు. ప్రజా సమస్యలపై సానుకూలంగా స్పందించిన వేం నరేందర్ రెడ్డి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు గణేష్ యాదవ్ పేర్కొన్నారు.

# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

▶▶ రోడ్డు భద్రత నియమాల పై అవగాహన పెంచుకుని ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలి : కరణ్ కోట్ ఎస్సై వినోద్ రాథోడ్




తాండూర్ రూరల్ మేజర్ న్యూస్( జనవరి 01)ః కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌతాపూర్ 'వై'జంక్షన్ లో రోడ్డు భద్రత నియమాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించిన కరణ్ కోట్ ఎస్సై వినోద్ రాథోడ్ పెంచుకుని ప్రతి ఒక్కరు నియమా నిబంధనలు పాటించాలని అన్నారు గురువారం చౌరస్తాలోని ప్రజలకు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయాలని సూచించారు.రహదారుల భద్రత అనేది ఒకరి బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, వేగ పరిమితులకు లోబడి డ్రైవింగ్ చేయడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం, మద్యం సేవించి వాహనం నడపరాదని అన్నారు. డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ మాట్లాడవద్దని తెలిపారు.

## అంగన్‌వాడీ సెంటర్‌లో కేక్ కట్ చేసిన పెద్దేముల్ సర్పంచ్ నర్సిములు



పెద్దేముల్,మేజర్ న్యూస్ (జనవరి 01)ః పెద్దేముల్ అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం పెద్దేముల్ గ్రామ సర్పంచ్ దాసరి చిన్న నర్సిములు చిన్నారులతో నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. అనంతరం చిన్నారులచే కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్‌లు బోయిని విజయ లక్ష్మి, ఎర్ర లక్ష్మి, ఆయ పద్మమ్మతో పాటు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ నర్సిములు మాట్లాడుతూ ప్రభుత్వం అందచేస్తున్న పౌష్టిక ఆహారం, గుడ్లు విద్యార్థులకు , బాలంతలకు సక్రమంగా అందేల చుడాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలల్లో చిన్నారుల శాతం పెంచాలన్నారు.

# చిత్రం తీయండి- యాప్‌లో నమోదు చేయండి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 01)ః స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం పలు వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తోంది. అయితే సరైన ప్రచారం లేకపోవడంతో వాటిలో కొన్ని ప్రజలకు పూర్తిగా తెలియని పరిస్థితి నెలకొంది. అలాంటి వాటిలో ముఖ్యమైనది స్వచ్ఛతా యాప్. ఈ యాప్ ద్వారా మన పరిసరాల్లోని పారిశుద్ధ్య సమస్యలను నేరుగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లే అవకాశం ఉన్నప్పటికీ, అవగాహన లోపంతో ప్రజలు పెద్దగా వినియోగించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ముందుగా స్మార్ట్‌ఫోన్‌లో స్వచ్ఛ భారత్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. అనంతరం మన ప్రాంతాల్లో ఉన్న చెత్త, మురుగునీటి ప్రవాహం, పారిశుద్ధ్య లోపాలకు సంబంధించిన చిత్రాలను తీసి యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. సమస్య ఉన్న ప్రాంత వివరాలను కూడా నమోదు చేయాలి. ఇలా చేసిన ఫిర్యాదు నేరుగా పురపాలక సంఘం ఉన్నతాధికారులకు చేరుతుంది. అక్కడి నుంచి సంబంధిత స్థానిక అధికారులకు పంపబడుతుంది.యాప్‌లో వచ్చిన ఫిర్యాదు అందిన 12 గంటలలోపు సమస్యను పరిష్కరించాల్సి ఉంటుంది. అయితే కొన్ని ప్రత్యేక సందర్భాల్లో సమస్య తీవ్రతను బట్టి 48 గంటల నుంచి వారం రోజుల వరకు సమయం పట్టే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.పరిష్కరించకుంటే కుదరదు స్వచ్ఛతా యాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయడానికి అవకాశం లేదని అధికారులు స్పష్టం చేస్తున్నారు. సమస్యను పరిష్కరించిన అనంతరం అక్కడి పరిస్థితిని చూపించే తాజా చిత్రాలను మళ్లీ యాప్‌లో అప్‌లోడ్ చేసి ఉన్నతాధికారులకు పంపించాల్సి ఉంటుంది. ఒకవేళ ఫిర్యాదులను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తే సంబంధిత అధికారులపై చట్టపరమైన క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు.స్వచ్ఛత సాధనలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, ప్రతి పౌరుడు స్వచ్ఛతా యాప్‌ను వినియోగించి తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని పలువురు సూచిస్తున్నారు.

## సీఎంను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన బొక్క ప్రభాకర్ రెడ్డి



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జనవరి 01)ః ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఘట్‌కేసర్ ఎఫ్ఎస్ సిఎస్ మాజీ డైరెక్టర్ బొక్క ప్రభాకర్ రెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు.నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని నగరంలోని ఆయన నివాసానికి వెళ్లిన ప్రభాకర్ రెడ్డి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎండి సిరాజ్ కు మల్లారెడ్డి జన్మదిన శుభాకాంక్షలు...



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జనవరి, 01): మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా సభ్యుడు ఎండి. సిరాజ్ గురువారం తన జన్మదినం సందర్భంగా మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిని కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ సందర్భంగా మల్లారెడ్డి సిరాజ్ కు శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ ఎంపీపీ బండారి శ్రీనివాస్ గౌడ్, ఎఫ్ఎస్ సిఎస్ మాజీ డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ

★ యాలాల సర్పంచ్ సిహెచ్ శివయ్య



యాలాల మేజర్ న్యూస్ (జనవరి 01)ःమండల కేంద్రంలో గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి మహిళా స్వయం సహాయక సంఘం అక్క-చెల్లెళ్ళకూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కానుక సందర్భంగా ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ సిహెచ్ శివయ్య ఉపసర్పంచ్ మల్కిరెడ్డీ శోభరాజురెడ్డీ ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... నాకు గ్రామ ప్రథమ పౌరుడిగా బాధ్యతలు అప్పగించిన గ్రామస్తులకు ఎప్పటికీ రుణపడి ఉంటానని యాలాల కేంద్రాన్ని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి సహకారంతో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యం అని మహిళల అభ్యున్నతికి తమ ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు అశ్విని జిలాని,అలవేలు,శేఖర్గడ్డం బస్వారాజ్ గౌడ్,బోయిని ఉమేష్ గ్రామ కమిటీ అధ్యక్షులు రాపోల్ నాగయ్య, సహాయ కార్యదర్శి గొల్ల చందు,మైను, లక్ష్మణ్ గౌడ్, మ్యాదరి బాలు డ్వాక్రా మహిళలు.అధ్యక్షురాలు సంగీత,కేశమ్మా, అశ్విని,అనూష,పావని, అనసూజా,విమల్లమ్మ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్‌లో రోడ్డు ప్రమాదం.. ఒకరి మృతి

మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 01)ః మేడ్చల్ డివిజన్ పరిధిలోని మేడ్చల్ చెక్‌పోస్ట్ వద్ద జాతీయ రహదారి -44పై భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో కారు ఢీకొనడంతో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది.స్థానికుల కథనం ప్రకారం, మేడ్చల్ వైపు నుంచి అత్యంత వేగంగా, నిర్లక్ష్యంగా మద్యం మత్తులో వాహనం నడుపుతూ వచ్చిన కారు రోడ్డు దాటుతున్న వ్యక్తిని ఢీకొట్టింది. ప్రమాదంతో ఆ వ్యక్తి రోడ్డుపక్కన పడిపోగా, నడుము మరియు తల భాగాలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే కారు డ్రైవర్ వాహనం ఆపకుండా పరారైనట్లు ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. పారిపోయిన కారు డ్రైవర్‌ను గుర్తించేందుకు సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా విచారణ కొనసాగుతున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# సీఎంకు మామిళ్ళ ముత్యాలు యాదవ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జనవరి 01)ః నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఘట్‌కేసర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మామిళ్ల ముత్యాలు యాదవ్ గురువారం ప్రముఖులను కలిశారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, మేడ్చల్ డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి, నాయకులు అనిల్ రెడ్డి, అంజిరెడ్డి లను నగరంలోని వారి నివాసాల్లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.





# అభివృద్ధియే లక్ష్యంగా ముందుకు సాగాలి...

▶▶ సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ▶▶ గ్రామ అభివృద్ధిలో మార్క్ చూపాలి మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి



ఎలికట్ట సర్పంచ్‌ని సత్కరిస్తున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి...




వెల్జర్ల సర్పంచ్‌ని సత్కరిస్తున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి...

ఫరూఖ్‌న గర్, మేజర్ న్యూస్( జనవరి 1 ) : గ్రామాల్లో అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని రెడ్‌రోజ్ ఫంక్ష న్ హాల్లో ఏర్పాటు చేసిన నూతన సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీలు శ్యాంసుందర్‌రెడ్డి, వెంకట్‌రాంరెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈసంధర్భంగా మండల పరిధిలోని సర్పంచ్‌లకు వారు ఘనంగా సత్కరించి మాట్లాడారు. కాంగ్రెస్‌తోనే అభివృద్ధి అని బిఆర్ఎస్‌తో ఏదీ కాదు అని, గత పదేండ్లలో గ్రామాల్లో మౌళిక వసతుల కల్పనలో నిర్లక్ష్యం చేశారని, నిరుపేదలకు కనీసం రేషన్ కార్డు సైతం ఇవ్వలేదని, రెండు పడకల గదుల పేరుతో రాజకీయం చేశారే తప్ప ఒక్కరికి కూడ ఇండ్లు ఇవ్వలేదని మండిపడ్డారు. సర్పంచులు సొంత ఖర్చులతో చేసిన అభివృద్ధి పనుల నిధులను బిఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వకుండ ఆర్ధికంగా ఇబ్బందులను సృష్టించారని ఎమ్మెల్యే విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక విడతల వారిగా పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి నిధులను మంజూరు చేసినట్లు గుర్తు చేశారు. రానున్న రోజుల్లో పల్లెల్లో ప్రగతి పరుగులు పెడుతుందని, ప్రభుత్వం ఇందుకు కట్టుబడి ఉందని, గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాధిద్దాం అని పిలుపునిచ్చారు.

గ్రామ అభివృద్ధిలో మార్క్ చూపాలి మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి....

గ్రామాల్లో అభివృద్ధి పనుల్లో సర్పంచులు తమ మార్క్ చూపాలని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి అన్నారు. గ్రామ పాలనలో పారదర్శకత, బాధ్యతాయుతమైన నాయకత్త్వంతో గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రజల నమ్మకాన్ని నిలచెట్టుకుంటూ అభివృద్ధి పనుల్లో ముందుండాలని సరపంచులకు ఉప పర్పంచ్‌లకు సూచించారు. గ్రామాభివృద్ధికి అవసరమైన అన్ని సందర్భాల్లో తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళల్లా అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రజా ప్రతినిదులను గౌరవించడం ద్వారా గ్రామ స్థాయిలో మరింత సేవా భావం పెరుగుతుందని అభినందన కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు.

ఎమ్మెల్మే శంకరన్న సూచనలతో గ్రామ అభివృద్ధికి పాటు పడతా... సర్పంచ్ నవకిరణి..

ఎమ్మెల్యే శంకరన్న సూచనలు, సలహాలతో ఎలికట్ట గ్రామాన్ని గ్రామ పెద్దల సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలుపుతానని సర్పంచ్ వాకిటి నవకిరణినర్సింలు తెలిపారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా సత్కారం పొందడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని, అభివృద్ధి సంక్షేమానికి తోడ్పాటు నందిస్తానని శంకరన్న హామీ ఇచ్చారని, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల చిన్న, పెద్ద గ్రామ పంచాయతీలకు ప్రత్యేక నిధుల మంజూరు ప్రకటనతో గ్రామాల్లో అభివృద్ధికి బాటలు పడినట్లే అని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, నూతన సర్పంచులు, ఉప సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పరిగి ఎమ్మెల్యే టీఆర్ఆర్

పరిగి మేజర్ న్యూస్ (జనవరి 01)ః హైదరాబాద్ లోని సెక్రటేరియట్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గురు వారం మర్యా దపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలియజేస్తూ బొకే అందజేశారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు వి జ య ్ ం వ ం త ం గా కొనసాగాలని ఆకాంక్షించారు.



## ఎమ్మెల్యేకి నూతన సంవత్సర శుభాకాంక్షలు



మణికొండ, మేజర్ న్యూస్ (జనవరి 01)ః 2026 నూతన సంవత్సరంలోకి అడుగు పెట్టిన సందర్భంగా మాజీ కౌన్సిలర్ రామక్రిష్ణారెడ్డి స్థానిక ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటి చైర్మన్ తలారి మల్లేష్, నార్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ బుద్దులు శ్రీరాములు, నార్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ ఏర్పులకుమర్, గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటి డైరెక్టర్ బండారి శంకర్, నాయకులు శ్రవణ్‌కుమార్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## యాలాల ఎంపీడీఓ శ్రీనిజకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన యాలాల ఎస్సీ బాలుర విద్యార్థులు హస్టల్ వెల్ఫేర్ అధికారి హన్మంత్ రెడ్డి



యాలాల మేజర్ న్యూస్ (జనవరి 01)ః ఎస్సీ బాలుర విద్యార్థులు హాస్టల్ వెల్ఫేర్ అధికారి హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో 2025 నుండి 2026లోకి ప్రవేశం చేసిన సందర్భంగా హాస్టల్ విద్యార్థులకు ప్రత్యేక కార్డులు ఇచ్చి వారి ద్వారానే నూతన సంవత్సరాన్ని ఏ విధంగా స్వాగతం చెప్పాలో అని ఆలోచనతో డ్రాయింగ్ వేయించి యాలల మండల అభివృద్ధి అధికారి శ్రీనిజకు తన హాస్టల్ విద్యార్థులతో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు నిరంతరం తన కుటుంబాన్ని ఏ విధంగా చూసుకోవడం జరుగుతుందో అదే విధంగా హాస్టల్ విద్యార్థులను సైతం తన కుటుంబంలో భావించి ప్రోత్సహిస్తున్న హాస్టల్ వెల్ఫేర్ అధికారి హన్మంత్ రెడ్డికి ప్రత్యేక నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## పేకాట ఆడుతున్న వ్యక్తులపై కేసు నమోదు



బషీరాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 01)ః బషీరాబాద్ మండలం పరిధిలోని గోట్టిగా ఖుర్దు గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలో గల చావడి వద్ద అదే గ్రామానికి చెందిన నక్క బీరప్ప దేవనూర్ రాములు తెలుగు అంజులప్ప మాల రాములు మాల వెంకటప్ప కురువ లింగప్ప అనే ఆరుగురు వ్యక్తులు డబ్బులు పెట్టి పేకాడుతున్నారన్న సమాచారం మేరకు సమాచారం అందిన వెంటనే బషీరాబాద్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పేకాడుతున్న వ్యక్తులని పట్టుకొని వారి వద్ద నుండి రెండు షర్ట్స్ పేకా ముక్కలు మరియు నగదు 1700 స్వాధీనం చేసుకొని పంచల సమక్షంలో పంచనము నిర్వహించారు అనంతరం వారిని నీ పోలీస్ స్టేషన్కు తీసుకుని వచ్చి చటపకారం కేసు నమోదు చేశామని ఎస్ఐ నుమాన్ అలీ ఒక ప్రకటనలో తెలిపారు.

## పారిశుద్ద కార్మికులకు మాజీ కౌన్సిలర్ చీరలు బహుమానం



మణికొండ, మేజర్ న్యూస్ (జనవరి 01)ః నూతన సంవత్సరం సందర్భంగా మణికొండ మున్సిపల్‌లోని 20వ వార్డు మాజీ కౌన్సిలర్ కమ్మ లక్ష్మీ నాగేశ్వరరావు బుధవారం పారిశుద్ద కార్మికులతో పాటు క్రింది స్థాయి అధికారులకు 400 మందికి పైగా విందు బోజనం, 350పైగా పారిశుద్ధ్య కార్మికులకు చీరలు, స్వీట్ బాక్స్, పురుషులకు డ్రెస్ మెటీరియల్స్, క్రింది స్థాయి అధికారులకు ప్లాస్కు, స్వీట్ బాక్సులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో అందరికి మంచి జరగాలని ఆమె కొరారు. ఈ కార్యక్రమంలో చైతన్య, జగదీష్ బాబు, కె. సురేందర్‌రెడ్డి, బ్రహ్మజీ, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసి కళా భవన్‌లో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు-2026 ఘనంగా ప్రారంభం

▶▶ మాసోత్సవాలను లాంఛనంగా పాల్గొని ప్రారంభించిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

▶▶ 30 సంవత్సరాలకుపైగా డ్రైవింగ్ చేస్తూ ఒక్క ప్రమాదం చేయని 18 మంది ప్రమాద రహిత డ్రైవర్లను సత్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్.....








సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గతంలో రోడ్డు భద్రతా వారోత్సవాలు ఉండేవని, నేడు కేంద్ర ప్రభుత్వం దీన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని, నెల రోజులపాటు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారంచుట్టడం జరిగిందని రాష్ట్ర రవాణా,బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికే "రోడ్ సేఫ్టీ మంత్ "కార్యక్రమంఅని, ఈ కార్యక్రమాన్ని కేవలం రవాణా శాఖ,ఆర్టీసి మాత్రమేకాదని, రాష్ట్రంలోని 33 జిల్లాల్లో జిల్లా కలెక్టర్లు,పోలీసు అధికారులు, విద్యా,ఆర్. అండ్ బి. శాఖ అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతుందన్నారు. ముందుగా రవాణా శాఖ విద్యార్థులకు ఒక అప్లికేషన ఫారాన్ని ఇస్తుందని, విద్యార్థులు,వారి తల్లిదండ్రుల దగ్గర రోడ్డు నిబంధనలు పాటిస్తాం,అతివేగం,డ్రంక్ అండ్ డ్రైవ్ చేయమని,రోడ్డు భద్రతపై పిల్లలకు తగిన అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన చెప్పారు. రవాణా శాఖ అధికారులు 1000 మంది ఉంటే రాష్ట్రంలో కోటి,80లక్షల వాహనాలు ఉన్నాయని,అందుకే ఏవరికివారే తగిన జాగ్రత్తలు తీసుకోవల్సిన అవసరం ఎంతో ఉందని ఆయన నొక్కి చెప్పారు. రోడ్డు ప్రమాదాల్లో చనిపోయిన వారి కుటుంబాలు జీవితాంతం బాధపడుతున్నారని,రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ఆర్టీసి ఆదర్శంగా ఉండాలన్నారు. 20వేల మంది డ్రైవర్లు,10వేల బస్సులు 60లక్షల ప్రయాణికులు,39 లక్షల కిలోమీటర్లు ఆర్టీసి మన లైఫ్ లైన్అని,ఆర్టీసి కార్మికుల సమస్యల పరిష్కారానికి అండగా ఉంటామన్నారు. ఆర్టీసి సంస్థ పరిరక్షణ ఉద్యోగుల సంక్షేమం,,ప్రయాణికుల భద్రత సౌకర్యం కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్రంలో ఆర్టీసిద్వారా 2.60 కోట్ల మంది ప్రయాణికులు ఉచితంగా ప్రయాణం చేశారని,రూ. 8,800 కోట్ల మేరకు ఆదా మనకు ఆదాయం అన్నారు. ఆర్టీసిని మూసేస్తామనే పరిస్థితినుంచి అన్ని డిపోలు లాభాల్లోకి వస్తున్నాయని,కోటి కిలోమీటర్లకు ఒక ప్రమాదం జరుగుతుందని,ఆర్టీసి ప్రమాదాలను జీరో స్థాయికి తగ్గించాలని,ఛలేగా బస్ క పయ్యా.... హర్ గావ్ కి చలేగా బస్ క పయ్యా అని ఆయన ఛమత్కరించారు. నేడు నగరంలో 326 రూట్లలో కొత్తగా ఆర్టీసి బస్సులను నడుపుతుందని, గ్రామాల్లోకూడా ఏక్కడెక్కడ బస్సులు అవసరం ఉన్నాయో,ఆర్జీలు ఇవ్వండి,అక్కడికి బస్సులను నడిపిస్తామన్నారు. ఆర్టీసి రాష్ట్రంలోని అన్ని నలు మూలాల్లో బస్సులను నడిస్తామని, రోడ్ సేఫ్టి మన జీవితంలో అంతర్భాగం కావాలని,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు,రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు ప్రమాదాలు జరుగకుండా ఉండాలనే ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. రోడ్డు ప్రమాదాల్లో చనిపోయిన కుటుంబాలు,శాశ్వత వికలాంగులు అయిన కుటుంబాలు ఎంతో దుర్భరంగా ఉన్నారని,వెహికిల్ ఫిట్‌నెస్ ఉండాల్సిందేనని,ఫిట్‌నెస్ ఉంటేనే బస్సులను రోడ్డుమీదకు ఏక్కించాలన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల కార్యక్రమంలో ఆర్టీసి ఉద్యోగులుకు అవగాహన కల్పించామని,ఆర్టీసి అగ్రభాగాన నిలబడి ప్రధాన పాత్రను పోషిస్తుందని, ఆర్టీసి కుటుంబాలు అంత 2026లో పాత బకాయిలు అన్ని పోయి,మనం ముందుకు పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ చీఫ్ సెక్రెటరి వికాస్‌రాజ్, రాష్ట్ర రవాణా శాఖ కమీషనర్ ఇలంబర్తీ, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి,జె.టి.సి.లు,డి.టి.సి.లు,ఆర్టీఏ సభ్యులు నవీన్,సురేష్ లాల్ ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ సిటీ పోలీస్ విభాగంలో 21 మంది అధికారుల పదవీ విరమణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃసుధీర్ఘకాలంపాటు పోలీసు శాఖలో నిస్వార్థంగా సేవలు అందించి,సమాజ రక్షణలో కీలక పాత్రను పోషించిన అధికారుల సేవలు ఎంతో గర్వకారణమనిన హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ కొనియాడారు. బుధవారం నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో పదవీ విరమణ పొందిన 21 మంది పోలీసు అధకారులకు కమీషనర్ ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఒక ఇన్‌స్పెక్టర్,ఏడుగురు ఎస్.ఐ.లు,10 మంది ఎ.ఎస్.ఐ.లు,ఒక హెడ్ కానిస్టేబుల్,ఇద్దరు ఎల్.జి.ఎస్. సిబ్బందిని నగర పోలీస్ కమీషనర్ ప్రత్యేకంగా శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాలంనుంచి తెలంగాణ ఉద్యమ సమయంలో,కొవిడ్ వంటి విపత్కర పరిస్థితుల్లో మీరు అందించిన సేవలు వెలకట్టలేనివని,మీలాంటి అనుభవజ్ఞులైన అధికారులు పదవి విరమణ పొందడం శాఖకు కొంత బాధను కలిగించే విషయమేనన, అయినా రిటైర్‌మెంట్ ప్రతి ఉద్యోగికి సహజ ప్రక్రియయే అన్నారు. సుమారు 35నుంచి 44 ఏళ్ళపాటు మీరు చేసిన కృషివల్లే నేడు రాష్ట్రం ఎంతో ప్రశాంతంగా ఉందని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి. (అడ్మిన్ ) కె. వెంకటలక్ష్మి, సి.ఏ.ఓ. శ్రీనివాసులు,పోలీసు అధికారుల సంఘం కార్యదర్శి ఆసిఫ్‌ఖాన్,ఇతర సంఘం ప్రతినిధులు,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామంలో నూతన సంవత్సర సందడి.... అలరించిన కథక్,కూచిపూడి నృత్య ప్రదర్శనలు




కొండాపూర్,మేజర్ న్యూస్ : మాదాపూర్ శిల్పారామం లో నూతన సంవత్సరం,ఆల్ ఇండియా క్రాఫ్ట్ మేళ సందర్భంగా సందర్శకులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. చేనేత, హస్తకళా ఉత్పత్తులను ఆసక్తిగా కొనుగోలు చేశారు. శిల్పారామంలో ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదిస్తూ బోటింగ్,వాటర్ ఫాల్స్, విలేజ్ మ్యూజియం, బృందావన్, బర్డ్స్ పార్క్, ప్లే ఏరియా వంటి ఆకర్షణలను సందర్శించారు.హంపీ థియేటర్‌లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సంజయ్ జోషి బృందం కథక్, సంధ్య కార్తీక్ బృందం కూచిపూడి, నృత్య భూమి డాన్స్ ఇన్‌స్టిట్యూట్ (కటక్) వారి ఒడిసి, సంబల్పూరి నృత్యాలు, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల కూచిపూడి నృత్య ప్రదర్శన తో పాటు సౌత్ జోన్ కల్చరల్ సెంటర్, తంజావూరు వారి గారడీ గోంబే నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి.



# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో రాజీలేని పోరాటం

## టీఎస్ యుటీఎఫ్ మండల అధ్యక్షుడు గౌరారం గోపాల్



బొంరాస్‌పేట్, మేజర్‌న్యూస్ (జనవరి 1): ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో టీఎస్ యుటీఎఫ్ రాజీలేని పోరాటం చేస్తుందని మండల అధ్యక్షుడు గౌరారం గోపాల్ అన్నారు. గురువారం బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో నూతన సంవత్సరం 2026 క్యాలండర్‌ను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి, ఉపాధిహామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నర్సిములుగౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లికార్జున్, ఎంఈవో హరిలాల్, జీహెచ్‌ఎం రవీందర్‌గౌడ్ చేతుల మీదుగా క్యాలండర్, డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డైరీలో ఉపాధ్యాయ సర్వీసు నిబంధనలు, ప్రభుత్వ జీవోల గురించి వివరణాత్మక విద్యా సంబంధిత పూర్తి సమాచారం ఉందన్నారు. ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న డీఏలు వెంటనే విడుదల చేయాలన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వీరేశ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్రాములుగౌడ్, మాజీ సర్పంచ్ కాశప్ప, తుంకిమెట్ల పాఠశాల కరస్పాండెంట్ ప్రవీణ్‌కుమార్, ఐఆర్‌పీ వేణుగోపాల్, నాయకులు, మండల ప్రధాన కార్యదర్శి అలీమోద్దీన్, జిల్లా నాయకులు శివరాజ్, సర్దార్, మల్లేశ్, మండల కార్యదర్శి ముదాసిర్, నరేందర్‌గౌడ్, మోహన్, సిరాజ్, మహిళా కార్యదర్శి లక్ష్మి, ఉపాధ్యాయులు ప్రశాంత్, లక్ష్మణ్, హరికాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్కెపల్లి గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



## సర్పంచ్ దయాకర్

పూడూర్ మేజర్ న్యూస్ (జనవరి 01)ః నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త వెలుగులు నింపాలని సర్పంచ్ దయాకర్ పేర్కొన్నారు.గురువారం మండల పరిధిలోని ఎన్కెపల్లి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ స్వీట్స్ (మిఠాయి) లు పంచి అందరిని ఆప్యాయంగా పలకరించి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికి ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రతి ఒక్కరు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ విజయ్ పాల్గొన్నారు.

# బాలాపూర్ పరిధిలోని ఉరి వేసుకున... గుర్తు తెలియని వ్యక్తి

-మల్లాపూర్‌కొత్తపేట రోడ్డులో ఒక వ్యక్తి మృతి

-రెండుమూడు రోజుల క్రితమే మృతి చెందినట్లు ప్రాథమిక అంచనా





బాలాపూర్, మేజర్ న్యూస్ ( జనవరి 01): సాయంత్రం సుమారు ఐదు గంటల సమయంలో, మల్లాపూర్ నుంచి కొత్తపేట వైపు వెళ్లే రోడ్డులో ఉన్న పొలాల్లో గుర్తుతెలియని ఒక వ్యక్తి చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందినట్లు సమాచారం అందింది. సమాచారం అందుకున్న వెంటనే బాలాపూర్ సీ ఐ సుధాకర్, పోలీసు సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. ప్రాథమిక విచారణలో మృతుడు సుమారు 50 నుంచి 55 సంవత్సరాల వయస్సు కలిగిన వ్యక్తిగా గుర్తించారు. సిఐ వెల్లడించిన వివరాలు..మృతుడు గ్రీన్ కలర్ లుంగీ, వైట్ కలర్ ఫుల్ హ్యాండ్స్ షర్టు (ఫోల్డ్ చేసినది) ధరించి ఉండగా, తెలుపునలుపు రంగు జుట్టు కలిగి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మృతదేహంపై ఎటువంటి బాహ్య గాయాలు లేవని, అలాగే సంఘటన స్థలంలో అనుమానాస్పద వస్తువులు లేదా కదలికలు ఏమి లేవని స్పష్టం చేశారు.

పరిస్థితులను బట్టి మృతుడు సుమారు రెండు నుంచి మూడు రోజుల క్రితమే ఉరివేసుకొని మృతి చెందినట్లు పోలీసులు అంచనా వేస్తున్నారు. అనంతరం మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రి మార్చురీకి తరలించి, ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు బాలాపూర్ ఎస్హెచ్ఓ ఎం సుధాకర్ పోలీసులు తెలిపారు. పై ఫోటోలోని మృతదేహానికి సంబంధించి ఏమైనా సమాచారం తెలిసిన వారు బాలాపూర్ పోలీసులను సంప్రదించాలని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.